ఆంధ్రభూమి వినోదవిజ్ఞానసాహితి

ఆదివారం 17-8-1975

ఉత్తరాలు

— రాజీవ

జానకీదేవి ఆఫీసులో కూర్చుంది. ముదురు ఆకుపచ్చపట్టుచీర. జానెడు వెడల్పు జరీ అంచుతో-అదేరంగు బ్లౌజు. నత్తుబిటంటి రింగులు చక్కగా నప్పాయి. నుదుట నయాపైసంత ఎఱ్ఱటి కుంకుమ బొట్టు-సంధ్య వడిలో కందిన మూర్తుత మెరుస్తున్నట్లుగా ఉంది. నెల్లో ఎఱ్ఱ జాళ్ళతో కలిపిన పల్లపూసల నెక్లెస్, కలువతూడులాంటి చేతులకు అనుబంధాలు గాజులు. మధ్య అయిదేసి ఎర్ర గాజులు. వనువు పూసిన పాదాలకు గజెటెడ్ హస్టెల్సు అ అలంకరణలో అందమైన జానకీదేవిని మరింత హుందాగా ఆకర్షణీయంగా కనబడుతోంది.

జానకీదేవిని చూస్తే ముప్పయి ఏళ్ళుం టాయనీ, పన్నెండేళ్ళ సర్వీసుందనీ అనుకోరు. మొన్ననే సర్వీసులో చేరిన పాతికలోపు పడుచుపిల్లలా ఉంటుంది. అయినా ఉద్యోగంలో, ఆఫీసు క్రమశిక్షణ ఎరిగి నిర్వహించడంలో చాలా పెద్ద అనుభవజ్ఞుల కంటేకూడా చక్కగా చూస్తుంటాయనీ, చేస్తుందనీ పేరుంది. అన్నింటి కంటే చెప్పుకోవలసింది-ఆమెకు పేదలంటే దయ-అభిమానమనీ!

ఆమె మంచితనానికి కొన్నికారణాలు కూడా చెప్పుకుంటారు. వంటిమీద బట్టలు న్నాయి అని తెలియనంత తన్మయత్వంగంగలు. ఆఫీసుకెదురుగా భద్రాచి బెల్టు పెట్టుకొని కాకి యూనిఫారంలో పీలీగా గుమ్మంలో నిలబడివున్నాడు. జబ్బుపతి ఉద్యోగం ఈడే పరిసితులో ఉన్న వాచ్ మెన్ నానయ్యకు జబ్బు నయం చేయించింది. నానయ్య అయిదు గంటలకు ముందే యిప్పుడు డ్యూటీలో కనబడుతున్నాడు. నేరస్థుని శిక్షించే ముందు నేరం చేసిన కారణం కనుక్కోవలంటుంది జానకీదేవి.

ఇలాంటి చిన్న చిన్న సంఘటనలు తెలిసిన చాలామంది నిరుద్యోగులు "ఆమె దగ్గరపడితే నాకుద్యోగం వస్తే బాగుండునని" అనుకునేవారు.

కాని ఆమె రదర పనిచేసే వాళ్ళు మాత్రం "అమ్మో! బాగానే ఉన్నాయి. కన్ను [illegible] పడుతుంది. దాసీదాసేవు సరిగా వాచ్చ పీదు. ఆఫీసులో ఉన్నంతసేపు - ఆ ఏసీ యీ పనీ అంటూ ప్రాణం తీస్తుంది. తనూ ఓ క్షణం వి శ్రాంతి తీసుకోదు. ఏం ఏమిటో:—"అంటూ గుసగుసలాడుతూ కూడా. "సోమరితనం బద్ధకం దరిద్రానికి కారణం"అంటుంది జానకీదేవి.

ఆఫీసులో ఎల్. డి. సి. ప్రసవానికి వెళ్ళి కొత్తగా చేరింది. కనుక నెలవు దొరకేకదని నెలరోజులు మెటర్నిటీ లీవు పెట్టింది. వెళ్ళేముందు కూడా "మేడమ్. మీ దగ్గరకే వస్తాను. నెలరోజులకు ట్రాన్స్ ఫర్తు ఉండవచ్చుకుంటాను. మీరేమూడాలి!" అంటూ చెప్పింది.

"నా చేతుల్లో ఏమీ లేదు. మిమ్మల్ని ఎప్పాయింట్ చేయాలన్నా ట్రాన్స్ఫర్ చేయాలన్నా మేనేజరుగారే!" అంది జానకీదేవి-తాను కేవలం నిమిత్తమాత్రురాలు అన్నట్లు! భోజనం చేస్తున్న సమయంలో "కొత్త ఎల్.డి.సి. వచ్చిందరని కబురు తెచ్చారు ఫ్యూన్. జానకీదేవి అన్నం మూసోట్లో పెట్టుకునేది క్రిందకి దింపి "ఎవరూ?" అంది - పెద్దకండ్లను ఆంకింబు పెద్దగా చేసి. "కొత్త ఎల్.డి. సి.-పెళ్ళిరదమ్మా!" అన్నాడు ఎప్రాసి అదే రోజుజీలో! జానకీదేవి తెల్లబోయింది. సన్న ఎల్.డి.సి. పెళ్ళిడమేమిటి-యీరోజు ఆమె రాపడమేమిటి! బహుశా యీ ఫ మెటర్నిటీ లీవుమీద నిన్నటినుండి వెడుతుందని తెలిసి పీళ్ళు ప్రయత్నం ముందే చేసుకొని వచ్చారేమో! పరవా లేదు. మన కంపెనీ మేనేజరు పనిపెండింగ్‌లో పడకుండా వెంటనే పంపాడు!" అనుకుంటూ "కూర్చోమను! అన్నం తింటున్నానని చెప్పు!" అంది తిరిగి భోజనానికి ఉపక్రమిస్తూ.

ఆమె అన్నంతిని, ఎప్రాసి జీబీలో పడి. తిరిగి రాధాదేవి తన సీటులో కూర్చునే సరికి పదిహేను నిమిషాలు కైమ పట్టింది. జానకీదేవికి కొత్త ఎల్.డి.సి.ని చూడాలనీ, చాలా ఉత్సుకతగా ఉంది. అందుకే కూర్చున్న వెంటనే "ఆమెను రమ్మను" అంది.

అయితే ఒకరు వస్తారనుకున్న జానకీదేవికి యిద్దరు రావడంతో తికమక యింది. అయినా కాస్త వయస్సులో పెద్దగా ఉన్న స్త్రీని చేరువుతో పలకరించి "కూర్చోండి!" అంది. మర్యాదగా పాపం - ఆ పెద్దమనిషి కూర్చోబోయింది. ఏదో వినయంగా చెప్పబోతూంటే, వయస్సులో వున్నామె, చాలాదర్జాగా ముందుకి వచ్చి జానకీదేవికి కుడి ప్రక్కగా ఉన్న సీటులో కూర్చుని తన దగ్గరున్న కాఫీ ముందుకి పెట్టింది. జానకీదేవి: "ఆమె ప్రవర్తనకు పేరుపెట్టాలా" అంది. "కస్తూరి! జాయినింగ్ రిపోర్టు యిమ్మంటారా?" ఆమె స్వరంలో, ఆమె ప్రవర్తనలో పేను యిక్కడ ఉద్యోగిని-నన్నెవరేం చేయగలరు. యింకేం చేయగలరు అన్న ధీమా, అహం కనిపిస్తున్నాయి. జానకీదేవి కస్తూరి మాటలు పట్టించుకోకుండా పెద్దామెపైపు తిరిగి "మీరు ఎక్కడినుండి వచ్చారు?"అంటూ కుశల ప్రశ్నలు వేసింది. తన పేరు "పద్మావతమ్మనీ, తను కూడా సమితిలో ఒక చిన్న పోస్టులో ఉన్నానని. కస్తూరి తన చిన్న బిడ్డనీ, ఆమె యీ చిన్నఉద్యోగంలో చేరితే తన బరువుకాస్త తగ్గుతుందనీ చెప్పింది. జానకీదేవికి ఆమే మాటలు విన్న తరువాత బాలా బాధ కలిగింది. పాపం! ఈ కాలంలో ఆడపిల్ల-తల్లితెంత బరువు! అందునా కస్తూరికి తండ్రికూడా లేనట్లుంది. ఈ సమాజంలో స్త్రీ-భర్తలేని ఒంటరిది- ముఖ్యంగా ఎదిగిన ఆడపిల్లల తల్లి-సమస్యలు. భారలు తను ఊహించలేనిదికాదు. వెంటనే తనముందున్న రాగితం తీసుకొని వదివింది. "ఇంకోటేదీ!" అంది. కస్తూరివంక తిరిగి" అంటేనండీ! ఇది నాకు-ఆ కాఫీ మీకు!"అంది కస్తూరి దీనంగా!

జానకీదేవికి కస్తూరి నిర్లక్ష్యధోరణం కాస్త ఎక్కువగా అనిపించింది. పద్మావతమ్మ వైపు తిరిగి "చూడండి. ఎల్.డి. సిని అప్పాయింట్ చేయాలంటే మేనేజరుగారే చేయాలి. అసిస్టెంట్ మేనేజరు కూడా చేయలేరు. అలాంటిది బ్రాంచి మేనేజరు ఎలాచేయగలరు? ఈయన ఆర్డర్స్‌లో కూడా మేనేజరు రేటిపై చేయాలని ఉంది. అక్కడినుండి ఆర్డర్స్‌రావిదే నేను తీసుకోవాలదు. అక్కడి నుండి రేటిపై చేయించుకు తీసుకుంటుంది!" అంది జానకీదేవి - నత్తుచెప్పే ధోరణిలో సౌమ్యంగా.

కస్తూరి చప్రున లేచింది. పద్మావతమ్మ ముఖంలో మాత్రం కనిపించిన బాధ కు జానకీదేవి గుండెపిండి నట్లయింది. రాని తను ఏం చేయగలదు! ఇలాంటి ఆశలు కల్పించి వీరిని ప్రలోభాలకు గురిచేసిన ఆ బ్రాంచి మేనేజరుని అనాలి. ఎంత ఆశతో-భవిష్యత్తు గురించి-వా-భవిష్యత్తు ఏముంది! నెల పెన్షన్లో, నెల జీతంతో కస్తూరికుండే భవిష్యత్తేమిటి!

జానకీదేవి నల్లగా అయింది. ఆమెకు ఆలోచనలు కందిరీగల్లా తలలో పీమంటూ జోరుగా తిరుగుతూంటే "కాఫీ" అంది. బెల్‌కొట్టి—

మరో రెండు నెలలు ముందుకు పోయాయి. రాజా బుక్‌స్టాల్‌లో కొత్తపుస్తకం తప్పాయని తెలిసి సాయంత్రం తీరికగా వెళ్ళిరదిన-జానకీదేవి. "ఈమేనా జానకీదేవి!" అన్నట్లు చూశాయి. రద్దీలో ఆఫీసులో మరణిస్తే-పనెక్కువ చెప్పింది. సాధించి చంపింది. అని కూడా అనుకునేవారు. ఈ లోపులు కాకులు. పరిసితుల కనుకూలంగా మాటలుమార్చుతారు. అవి నేనేం పట్టించుకోనులెండి!" అంది-కొన్న పుస్తకాలు తీసుకొని లేస్తూ జానకీదేవి.

ఇది జరిగిన నెల తిరగకుండానే జానకీదేవి భర్త మరణించారట." అన్నవాళ్లలోఉంతా గుప్పుమంది."అయ్యో-నయాపైసంత బొట్టుపెట్టుకొని సాక్షాత్తూ మహాలక్ష్మిలా ఉండేది."

"ఏప్పుడూ ఏల్లు పట్టగా తెలుగు మత్తయిదువుల నల్లలు, మట్టెలు పెట్టుకొని ఎంత చక్కగా ఉండేదో!"

"నాకు మల్లెపూలంటే యిష్టమనీ, వేసవి వచ్చిందంటే రోజూ యిన్నిన్ని పూలు పెట్టుకొనేది-దినాము!"

అంటూ ఒక్కొక్కరు ఒక్కోవిధంగా బాధపడ్డారు.

జానకీదేవి రెండు నెలలు సెలవు పెట్టి

(మిగతా రేవ పేజీలో)

సాహిత్యంలో జీవితం

ఒక జీవితానికి సాహిత్యగ్రంథాలలో చిత్రించే జీవితానికి మధ్య ఏమైనా సంబంధం తన్నదా?

"ఉన్నది" అంటారు బఫెలోలోని న్యూయార్కు స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసరు లెస్లీ ఫీడ్లర్. మనం అనుకునే దాని కంటె ఎక్కువ సంబంధమే ఉన్నది అని ఈయన అభిప్రాయం.

న్యూఫీల్డ్‌తో జరిగిన ఒక ఇంటర్వ్యూలో మనల్ని కలసికట్టుగా ముందుకు నడిపించటంలో సినిమా సన్నివేశాలు, కథలు ఉత్తమ సాహిత్యం ఎలాంటి గొప్ప మానవిక నిర్మాణాన్నదీ చెప్పారాయన "మన పై వాటి ప్రభావం అద్భుతంగా ఏవిధంగా ఉంది మనం ప్రపంచాన్ని ఎలా పరిశీలిస్తున్నామో అవి చిత్రిస్తున్నాయి మన ఇష్ట హృదయాలేమిటో అవి చెబుతున్నాయి" అని అంటారాయన.

లెస్లీ ఫీడ్లర్ ఏదోఒక దానికోసం నిరంతరం పోరాడే ధీరుడు జీవిత సత్యాలను వెలుగులోకితెచ్చి పరిశీలించడంలో ఆయన దిట్ట. 1920ల నుండి అమెరికన్ సాహిత్యానికి స్వతంత్ర ధోరణి లేదు ప్రపంచ సాహిత్యంలో చోటు దానికి ఇంకాఅప్పటికి దొరకలేదు అమెరికన్‌లలో నైతం చాలా మంది సాహితీ ప్రమాణాలకోసం ఐరోపా కేసి చూస్తుండేవారు.

1950ల చివరిలోనూ 1960ల ఆరంభంలోనూ పునరాలోచన ప్రారంభమైంది రెండవ ప్రపంచ యుద్ధానంతరపు తరంలో ఈ ఆలోచన బయలుదేరింది. కుతూహలమూ నిజాయితీ కోరికలూ గల ఒక నూతన తరం ఇది. పరిగణన కోసం తపించే తరం ఇది దేనికెవ వెనకాడని వారు. ఈ తరంలో ఫీడ్లర్ తదితర సాహిత్య వ్యాఖ్యాతలు నార్త్రాప్ ఫ్రై రిచర్డ్‌చేజ్ అమెరికన్ విశ్వవిద్యాలయ సాహిత్యరంగంలోకి రూంకిప్పట్టి వీరు అధ్యాపకులూ వ్యాసకర్తలు.

అమెరికన్ సాహితీ రంగంలో వీరు నూతన చైతన్యాన్ని నింపటం దోరణులను స్రవేశ పెట్టినవారు. తమ రచనలలో భావుకత కాల్పనికత మధ్య సంబంధాలను తమ మనోగత భావాలకు అనుగుణంగా నిలుపు కొంటూ వచ్చినవారు.

మార్క్స్ జంగ్ ఫ్రాయిడ్‌ల భావాలకలయికనుంచి ఆధునిక భావాలను సంతరించుకొన్న ఫీడ్లర్ రచనలు అమెరికన్ సమాజపు భావుకతకు సంబంధించిన లైంగిక, జాతి సంఘ సిద్ధాంతాలను ప్రతిబింబింపచేసేవి.

తనకు గొప్ప పేరు తెచ్చిన "లవ్ అండ్ డెత్ ఇన్ ది అమెరికన్ నావెల్" అనే గ్రంథంలో పరిపక్వ స్త్రీ పురుష సంబంధాలను చిత్రీకరించడంలో అమెరికన్ నవలా రచయితవైఫల్యం కనిపిస్తున్నదనీ, ఫలితంగా అమెరికన్ కథా సాహిత్యం వాస్తవికతకు దూరంగా మూసపోత ధోరణిలో కొనసాగుతూ చరిత్ర చర్వణం, వంచన హింస,జాతి సాంకర్యం భావులతో నిండి ఉంటున్నదని ఫీడ్లర్ అంటారు.

అమెరికన్లు పద్దెనిమిదో శతాబ్దిలో ఇంగ్లండు నుంచి నవలా సాహిత్యాన్ని పరిపక్వ దశలో వారసత్వంగా స్వీకరించారని ఆయన అంటారు. ఇదే పద్ధతి తర్వాత ప్రజల ఆదరణ పొందే సాహిత్యం. అమెరికాలో ఈ సాహిత్యానికి ఇదే పద్ధతి బలం ప్రతి ఒక్కరూ చదువుతారు. అందరికీ వీళ్ళల్లో నిద్దారు. పుస్తకాలు చదవటానికి బడులుసాటలు లంకించుకొన్నారు.కుటుంబ జీవితానికి బదులు సామూహిక జీవితాన్ని ఎంచుకొన్నారు అదే సమయంలో వీని మాలు తిడిమో రికార్డింగులు, టెలివిజన్లు సాహిత్య-సంస్కృతి అనంతరపు తరం అమెరికన్ సాంకేతిక రంగానికి అనుగుణంగా మారుతూ వచ్చాయి.

సాహిత్యాన్ని సమాజాన్ని మాటుగా పరిశీలించేవారిలో ఫీడ్లర్ ఒకరు. సమాజం పై సాహిత్య ప్రభావాన్ని పూర్తిగా గుర్తించిన వారిలోనే. రచనకు సంబంధించినంత వరకు మారే వ్యాల్‌కా వంటి యువకుల విమర్శను పెద్ద ప్రాబల్యం లభించింది సాహిత్యం రచయిత మధ్య సంబంధాలను గురించి కాక రచనలు పాఠకుల మధ్య సంబంధాలను దృష్టిలో పెట్టుకొని చేసిన కృషి ఇది అందుకు ఫీడ్లర్ పాఠకులపైపే రచయిత నడుస్తున్నారు. అతడూ ఒకపాఠకుడే గనుక.

రచయిత, అతని పాఠకులు- అంటే సమాజం అందరూ కథా కల్పనలో పరస్పరం బాధ్యులు అయితే దీన్ని అందరికంటె ఎక్కువగా గుర్తించవలసిన వాడు రచయిత అతడుసమాజంకోసం ఈ బాధ్యతను నిర్వహించాలి. పాఠకుల స్వప్నాలను చెదరకుండా రచయిత వాటిని వారికి అప్పజెప్పాలి అంటారు ఫీడ్లర్.

అయితే సమాజం కలలూ రచయిత కలలూ ఒకటేనా? ఎల్లప్పుడూ అలాకానవసరం లేదంటారాయన డాక్టర్ ఫీడ్లర్ ప్రఖ్యాత నవలాకారుడు కూడా. అమెరికన్ సాహిత్యంపై రెచ్చగొట్టే వ్యాఖ్యానాలు చేసే ఆధునిక విమర్శకుడు "నా కోసం నేను వ్రాసుకొంటున్నాను నేను చెప్పే దంతా పాఠకులకు తెలియాలని లేదు నా రచనాశల్పాన్ని మలచుకోవటంలో వారి ప్రమేయంకోసం పనిలేదు. నా రచనను నాకే సమర్పించుకొంటున్నాను ఇది ఒంటరిగా సాగే దీర్ఘయాత్ర" అని రచయిత చెప్పుకోవచ్చు.

విజం అంతేమరి!

ప్రియాకరుణాకర్

ఇవి అందుబాటులో ఉంటుంది.

అయితే ఈ సాహిత్యంలోని కొన్ని ఇతి వృత్తాలు లేదా కాల్పనికలు అచ్చం అమెరికన్ పోరాటితో ఉంటాయి ఉదాహరణకు జేమ్స్ ఫెనిమోర్‌కూపర్, హెర్మన్. మెల్విల్ మార్క్ ట్వేన్‌లు వ్రాసిన ప్రఖ్యాత నవలలో కథానాయకుడు కఠోర సంఘ నిబంధనల నుంచి "స్వేచ్ఛమైన విస్తృత ప్రాంతాలకు" పారిపోతాడు. అక్కడ మరొకజాతి మానవునితో సహవాసంకలిగితాడు. అమెరికన్ నవల అమెరికన్ సాహసికులగాథ, ఈ ఇతివృత్తాలోనే విలియమ్‌ఫాక్నర్,ఎర్నెస్ట్ హెమింగ్వే నుంచి 1960 లో వచ్చిన "ఈజీ రైడర్", మిడ్‌నైట్ కౌబాయ్" వంటి అద్భుత ప్రజాదరణజనకమైన నవల చిత్రాలలోకి వచ్చాయి.

అమెరికన్ సమాజంలో 1960 లో గొప్ప మార్పు వచ్చింది. ఓం ప్రథమంగా ఈ మార్పును గుర్తించినవారు లెస్లీఫీడ్లర్ దీన్ని ఈయన "కౌంటర్ కల్చర్"అన్నారు ఇది యువజనంలో చెల్లుబడికిన అసాధారణమైన అసంతృప్తి ఉత్సాహం, సమాజం ఇంతకు మున్నెప్పుడూ చూచి ఎరుగని ఒక తీవ్ర విచ్ఛిన్నకర ఉద్యమం.

కమ్యూన్లు వరుసగా పుట్టుక వచ్చాయి. పీ.పోయుడ వ్యతిరేక ధోరణి బాగా పెరిగింది. అల్పసంఖ్యాక జాతులలోచైతన్యం పెరిగింది సాంప్రదాయక సాంఘిక ప్రమాణాలు స్థానేపేలక్ష్యాలున్నియించుకొన్నారు "ఎఫ్ఎం సంస్కృతి" "మట్టు మందుల సంస్కృతి"గా మారింది యువజనులు వీళ్ళల్లో నిద్దారు. పుస్తకాలు చదవటానికి బడులుసాటలు లంకించుకొన్నారు.కుటుంబ జీవితానికి బదులు సామూహిక జీవితాన్ని ఎంచుకొన్నారు అదే సమయంలో వీని మాలు తిడిమో రికార్డింగులు, టెలివిజన్లు సాహిత్య-సంస్కృతి అనంతరపు తరం అమెరికన్ సాంకేతిక రంగానికి అనుగుణంగా మారుతూ వచ్చాయి.

అయితే సమాజం కలలూ రచయిత కలలూ ఒకటేనా? ఎల్లప్పుడూ అలాకానవసరం లేదంటారాయన డాక్టర్ ఫీడ్లర్ ప్రఖ్యాత నవలాకారుడు కూడా. అమెరికన్ సాహిత్యంపై రెచ్చగొట్టే వ్యాఖ్యానాలు చేసే ఆధునిక విమర్శకుడు "నా కోసం నేను వ్రాసుకొంటున్నాను నేను చెప్పే దంతా పాఠకులకు తెలియాలని లేదు నా రచనాశల్పాన్ని మలచుకోవటంలో వారి ప్రమేయంకోసం పనిలేదు. నా రచనను నాకే సమర్పించుకొంటున్నాను ఇది ఒంటరిగా సాగే దీర్ఘయాత్ర" అని రచయిత చెప్పుకోవచ్చు.

విజం అంతేమరి!

వ్యవసాయ కూలీల సంక్షేమం

మన దేశం ప్రధానంగా వ్యవసాయం పై ఆధారపడి ఉన్నది. దేశంలో వ్యవసాయ కార్మికులు అసంఖ్యాకంగా ఉన్నారు. గ్రామ ప్రజలలో ఆర్థికంగా, సాంఘికంగా మిగతా అన్ని వర్గాల వారి కంటె వెనుకపడి ఉన్నది. అట్టడుగున ఉన్నది ఈ వ్యవసాయ కార్మికులే. దేశంలో ఆర్థికాభివృద్ధి సాధించడానికి భారత ప్రభుత్వం పరుసగా అమలు పరచిన పంచవర్ష ప్రణాళికల మూలంగా వ్యవసాయ దారులు క్రొత్త దుక్కిట పద్ధతులు అవలంబించడం, మేలురకం విత్తనాలు, రసాయన ఎరువులు విరివిగా వాడడం జరిగింది. కాని వీటి వాడకం పల్లె ప్రయోజనం ఫలితం ఎక్కువగా పెద్ద భూస్వాములకూ, పై తరగతులకూ మధ్య తరగతులకూ చెందిన వ్యవసాయదారులకు మాత్రమే దక్కింది.

వీటి పారుదల పథకాలు, విద్యుదీకరణ రోడ్ల నిర్మాణ పథకాల వంటి గ్రామ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాల మూలంగా ఆశించిన మేరకు వ్యవసాయ కార్మికులకు ప్రయోజనం కలుగ లేదు.

వ్యవసాయ కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకొనేలా చెయ్యడానికి గాను కార్మిక వ్యవహారాల జాతీయ సంస్థ గ్రామీణ శిబిరాల నిర్వహణకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమం ఒకటి ప్రారంభించింది. గ్రామాలలో కార్మిక సంఘాల ఏర్పాటుకు సంబంధించిన కృషి నిర్వహించే ఉద్యోగులు ఉత్సాహవంతులైన యువకులు లేని వ్యవసాయ కార్మికులను మాత్రమే ఈ శిబిరాలకు ఆహ్వానించడం జరిగింది. వ్యవసాయ అభివృద్ధి విద్యావ్యాప్తి జరగడంతో, రాజకీయ చైతన్యం కలదంతో మున్ముందు వ్యవసాయకార్మికులు మరింత సంఘటితంగా సంఘాలు ఏర్పాటు చేసుకొని చైతన్యవంతులు అవుతారు. ఈ రంగంలో అనేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించడం చాలా కష్టం కూడానూ అయితే అభివృద్ధి కార్యక్రమాల మరింత ప్రయోజనం కలిగేలా చెయ్యడానికి కార్మిక

బాలగోవింద వర్మ

కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి

సంఘాలు ఏర్పాటు చెయ్యడం మూలంగా ఈ వ్యవస్థీకరణ మూలంగా ఈసమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం కలుగుతుంది.

ప్రస్తుతం వివిధ కార్మిక సంక్షేమ పథకాల క్రింద గ్రామ ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు లేని లేదా ఇండ్లుగాని సొంత స్థలంలో పాకలు గాని లేని సొంత భూములు లేని వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు ఇండ్లస్థలాలు కేటాయిస్తారు ఇలా ఇండ్లు కట్టుకోడానికి భూములు సేకరించడానికి వాటిని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం నూటికి నూరు శాతం గ్రామ గ్రాంటు రూపేణా ఆర్థిక సహాయం అందచేస్తుంది. దేశంలో అన్ని రాష్ట్రాలకూ, కేంద్ర పాలిత ప్రాంతాలకూ ఈ విధమైన ఆర్థిక సహాయం అందచేయడం జరిగి తుంది. భాగేందుకు మంచివీరు చదివిన ప్రాంతాలలో నలభై శాతం ఇండ్లకు ఒకటి చొప్పున బావులు త్రవ్విస్తారు. ఈ ఏర్పాట్లు ఇంతకు పూర్వమే జరగని

(మిగతా 4వ పేజీలో)

రక్షణ దళాలలో ఉద్యోగావకాశాలు

యుద్ధరంగంలో అనన్య సామాన్యమైన ధైర్యసాహసాలు ప్రదర్శించి, దేశ ప్రజల నివాళులందుకొన్న వీరుల గాథలువిని, వారి ఛాయాచిత్రాలు చూచి ఉత్తేజితులైన యువకులు రక్షణ దళాలలో జీవితంపట్ల ఆకర్షితులవడం సహజం. రక్షణ దళాలలో చేరాలనే ఆశయం ఉన్న యువకులు ముందుగా ఈ దళాలలో ఉన్న ఉద్యోగావకాశాల గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

త్రివిధ బలాలలో అధికారులుగా చేరగోరే యువకులు జాతీయ రక్షణ సరిపత్తు గురించి తెలుసుకోవాలి. ఖడక్వాస్లాలో ఉన్న ఈ పరిషత్తులో సైనిక, నౌకా, వైమానిక దళాల భవిష్యత్ అధికారులకు శిక్షణ గరపుతారు. శిక్షణకాలం మూడేళ్లు. ఈ పరిషత్తులో ప్రవేశంపొందడానికి అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పోటీ పరీక్షలోనూ, ఆ తరువాత రక్షణదళాల ఎన్నిక బోర్డు నిర్వహించే మౌఖిక, ఇతర పరీక్షలోనూ నెగ్గాలి. హయ్యర్ సెకండరీ సర్టిఫికేట్, లేక అందుకు సమానమైన విద్యార్హత ఉన్న అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకావచ్చు. అభ్యర్థుల వయసు 16-18 1/2 సంవత్సరాల మధ్య ఉండాలి. ఈపరిషత్తులో ప్రవేశం నిమిత్తంసంవత్సరానికి రెండుసార్లు పరీక్షలు జరుగుతాయి.

జాతీయ రక్షణ పరిషత్తులో శిక్షణ ముగించిన అభ్యర్థులకు పట్టాలు ప్రదానం చేసి, వారిని ఉన్నత శిక్షణ నిమిత్తం పంపుతారు. నౌకా, వైమానిక దళాల క్యాడెట్లను ఉన్నత శిక్షణ నిమిత్తం ఆయా దళాల శిక్షణ స్థావరాలకు పంపుతారు. సైన్యానికి చెందిన క్యాడెట్లు డెహ్రాడూన్‌లోని భారతీయ సైనిక పరిషత్తులో ఉన్నత శిక్షణ పొందుతారు. ఈ శిక్షణ ముగిసిన తరువాతనే వీరికి కమీషన్ హోదాలు మంజూరవుతాయి.

ఈ పరిషత్తు జాతీయ రక్షణ పరిషత్తుకు చెందిన క్యాడెట్లకు 'ప్రి-కమీషన్' (కమీషన్ హోదాల ప్రదానానికి ముందు ఇచ్చే శిక్షణ) శిక్షణ ఇస్తుంది.

మేజర్ శ్రీపాదవెంకటరత్నం

రక్షణ శాఖ ప్రజా సంబంధాల అధికారి

పూనాలోని సైనిక క్యాడెట్ల కళాశాల క్యాడెట్లకు, పట్టభద్రులై, సైన్యంలో నేరుగా చేరిన అభ్యర్థులకు, సైన్యంలో కమీషన్ హోదాలు ఇవ్వడానికి ఎన్నిక చేసిన ఎన్. సి. సి. క్యాడెట్లకు కూడా ఈ పరిషత్తులో శిక్షణ ఇస్తారు.

ఇంజనీరింగ్ పట్టభద్రులు సైన్యంలోని ఇంజనీర్ల సిగ్నల్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్ల (ఇ. యం. ఇ) విభాగాలలో చేరవచ్చు. వీరి వయసు 20-27 సంవత్సరాల మధ్య ఉండాలి. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి మొదటి లేక రెండవ తరగతి ఎం. ఎ. లేక ఎం. యస్సీ డిగ్రీ. దానితో పాటు బోధనలో డిగ్రీకానీ డిప్లొమాగానీ, లేక రెండు మూడేళ్ళ బోధనానుభవం గానీ ఉన్న అభ్యర్థులు సైనిక విద్యా దళంలో కమీషన్‌హోదా అధికారులుగా చేరవచ్చు.

స్వల్పకాలిక కమీషన్లు

సైన్యంలో స్వల్పకాలిక కమీషన్ హోదామంజూరైన అధికారులకుమద్రాసులోని అధికారుల శిక్షణ పాఠశాలలో శిక్షణనిస్తారు. ఈ పాఠశాలలో చేరగోరే అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే పోటీ పరీక్షలోనూ, ఆ తరువాత సైనిక దళాల ఎన్నికబోర్డు వారి పరీక్షలలోనూ నెగ్గాలి. సాంకేతిక విభాగాలలో స్వల్పకాలిక కమీషన్ హోదాలు పొందగోరే అభ్యర్థులకు డిగ్రీ లేక అందుకు సమానమైన విద్యార్హత అవసరం. వయసు 19-23 సంవత్సరాల మధ్య ఉండాలి. సాంకేతిక విభాగాలలో ఇలాంటి కమీషన్ హోదాలు పొందగోరే అభ్యర్థులకు ఇంజనీరింగులో డిగ్రీ లేక అందుకు సమానమైన విద్యార్హత ఉండాలి. వయోపరిమితి 20-27 సంవత్సరాలు.

డెహ్రాడూన్‌లో ఉన్న ఈ కళాశాలలో జాతీయ రక్షణ పరిషత్తు ద్వారా సైనిక దళాలలో చేరగోరే బాలురకు పబ్లిక్

(మిగతా 4వ పేజీలో)





Phone: 62986
JAGRUTI
ROLLING SHUTTERS
17/152/1, MARAM, HYD-48

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా లేనిచో డాక్టర్ ముల్లిక్, స్పెషలిస్టును సంప్రదించండి.

వంధ్యత్వానికు, సంతాన లేమికు నిర్దుష్టమైన చికిత్స చేయబడును. పిల్లలు పుట్టుట ఆలస్యమగుచు కొంత జీవితమును, ప్రొస్టేట్ బలాన్ని పొంది దాంపత్య జీవితాన్ని జయప్రదం చేసుకోండి. యథేచ్ఛగా సంప్రదించి చికిత్స చేయించుకోగలరు. సంప్రదించు వేళలు: ఉదయం 9.00 నుండి 1.00 వరకు, 5.00 నుండి 8.00 గంటల వరకు. ఫోను : 61401



ఆదివారాలు డిస్పెన్సరీ తెరచి వుండబడును.

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్వర టాకీస్ వద్ద, పద్మశ్రీ, నారాయణగూడ పోస్టు, హైదరాబాద్.

అమ్మ ముద్దు ఎంత ప్రియమైనదో... అంతప్రియమైనది మున్నకు

పూప్-సీ®
ఫీడర్



పూప్-సీ®
పీడర్స్ & నిపిల్స్

తయారీదారులు:
బోంబే లేటెక్స్ & రిసెర్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్
23-ఎ, జి. ఆర్ కాంప్లెక్స్, వర్లి, బొంబాయి-400 018
ఫోన్: 391705/374333 గ్రామ్స్: పూప్-సీ

innovation/bld/tel/01-a

ఈవారం గ్రహఫలం

17-8-75 నుండి 23-8-75 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ. 1-7-1113/20. ఏయిన్‌దినగర్. విద్యానగర్, హైదరాబాద్.44.

గ్రహస్థితి

గురుడు సింహంలో,
బుధ కేతువులు వృషభంలో,
శని కర్కాటకంలో,
రవి, బుధ, శుక్రులు సింహంలో:
రాహువు, వృశ్చికంలో,
చంద్రుడు, ధనుస్సు, మకరం, కుంభాల్లో,

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1. ఏప్రిల్ 15 మే 14మధ్య పుట్టినవారికి)

ఈ వారమంతా మీ చేతికి విడోకితగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఇచ్చులు పెరా పెద్దగా ఉండిపోవడం వల్ల మీరు ఆశించినంత మొత్తం మిత్తాన్ని నిలువచేసుకొనే వీలుండదు పరిస్థితులు నిర్వహణాధారంగా మీకు మనశ్శాంతిని ఉత్సాహాన్ని అందజేసేవిగానే ఉంటాయి. కాని మీ ఆరోగ్యం అంతగా బాగుండక పోవడంవల్ల ఉత్సాహకరమైన కార్యక్రమాల్లో పూర్తిగా పాల్గొనలేక పోవచ్చు. మీ పిల్లలనీ గురించిన కార్యక్రమాలు ఈ వారంలో మీ మనస్సును విశేషంగా ఆకర్షిస్తాయి. మీ తెలివితేటలకూ, సూక్ష్మదృష్టికీ ప్రముఖులనుండి మీకు మన్ననలభిస్తాయి. రాజకీయ నాయకులు గమనంలో తమ పలుకుబడిని పెంచుకొనగలుగుతారు. వృత్తివ్యాపారాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయని చెప్పవచ్చు.

వృషభం

(కృత్తిక, రోహిణి, మృగశిర 1, 2. మే 15 జూన్ 14 మధ్య పుట్టినవారికి)

కష్టపడడానికి వెనుకాడితే మీకు లభించాల్సిన ప్రయోజనాలను చేజేతులా వదులుకున్నట్లు అవుతుంది. మీకు అన్నివిధాలా కలసి రాగలకాలం ఇది కాని మీరు ఇతరుల సహాయంపై ఆధారపడకుండా మీ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించి ముందుకు దూసుకొని పోవడానికి సిద్ధంగా ఉండాలి. తాత్కాలికంగా కొన్ని యిబ్బందులున్నా వాటిని సక్రమపరిచి మీకార్యసాధనవట్లనే ఏకాగ్రతతో కృషిచేయవలసియుంటుంది. మీ ప్రయత్నాలకు అవసరమైన డబ్బు సకాలంలో మీ చేతికి అందుతుంది. అన్ని వ్యవహారాలు ఆశ్చర్యకరంగానే మీకు అనుకూల మౌతుంటాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై చేసే ప్రయత్నాలు త్వరలోనే కలసి రానుపిలుస్తాయి. ప్రయాణాలు లాభిస్తాయి. నూతన వ్యక్తులను కలుసుకొనడం ద్వారా నూతన ఆదాయమార్గాలు ఏర్పడతాయి.

మిథునం

(మృగశిర 3,4. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 జూలై 14 మధ్య పుట్టినవారికి)

మీరు చేస్తున్న ప్రయత్నాలకు సత్ఫలితాలు ఈ వారాంతంలో లభిస్తాయి. అందువల్ల మీరు నిరాశహంతో చేసే ఉండడమే కాక నిరంతరకృషి సాగించాల్సి ఉంటుంది. ఓ వ్యవహారాలల్లో తప్పక సహాయపడుతారని మీరు ఆశించిన వ్యక్తులు కొందరు సకాలంలో అందుబాటులో లేకపోవడం సంతపించిన పేరేవ్యక్తులవల్ల మీ ఆశయ సాధనకు అవకాశాలు ఏర్పడతాయి. ఆర్థికరంగా తాత్కాలికంగా కొంత కొరత ఏర్పడినట్లు అనిపించవచ్చు. కాని డబ్బులేక పోవడంవల్ల మీ కార్యక్రమాలు నిలిచిపోవడం మాత్రం జరగదు. మీ సన్నిహితులలో కొందరు దూరదేశాలు వెళ్లడంగాని, మృతి చెందినట్లు వార్త వినవలసిరావడంగాని జరిగే వీలున్నది. వాహనాలు నడపడంలో తొందరపాటు ప్రమాదాలకు దారితీయకుండా జాగ్రతపడడం అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమి. ఆశ్లేష జూలై 15-ఆగస్టు 14 మధ్య పుట్టిన వారికి)

మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్ని అందజేయగలదిగానే ఉంటుంది కాని మీ పైన బరువు బాధ్యతలు తలమునకలుగా ఉంటాయి. కొన్ని సమయాల్లో కడుపునిండా భోజనం చేయడానికి గాని తృప్తికరమైన నిద్ర పోవడానికి గాని అవకాశాలు లేక పోవచ్చు. సోమ మంగళ వారాల్లో మీ చేతికి కొంత డబ్బు అందే సూచనలున్నాయి. అయితే మీరు డబ్బును పొదుపుగా వాడుకొనడం కూడా అవసరమే అవుతుంది. బర్చులు విపరీతంగా ఉంటాయి. కాని వాటిలో ప్రస్తుతం అంతగా ముఖ్యం కాని వాటిని వాయిదా వేయడమే అన్ని విధాలా శ్రేయస్కరం మంగళ, బుధ వారాలలో మీకు శుభవార్తలందే వీలున్నది. ఉద్యోగాలలో అభివృద్ధికి సంబంధించిన విషయాలు కొద్ది కాలం వాయిదా పడే సూచనలున్నాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

సింహం

(మఖ. పుబ్బ, ఉత్తర 1: ఆగస్టు 15. సెప్టెంబరు 14 మధ్య పుట్టిన వారికి)

దైవకృపవల్ల మీ కు ఎదురౌతున్న ప్రతిమీద సమస్యలన్నింటినీ పరిష్కరించి వేయగల్గుతారు. ప్రతిక్షణమూ మీన్ను విరిగి మీద పడుతున్నట్లే అనిపిస్తుంది. కాని అది అనంభవమనే సత్యం స్ఫురించి పోతాయి. ప్రస్తుతంలో మీరు ప్రత్యేకించి ఏ పథకాలనూ తలపెట్ట నవసరంలేదు. కొనసాగుతున్న వాటిని క్రమంగా నిర్వహించడం వల్లనే మీ పూర్తి శక్తిని పని యోగించడం మంచిది. అయితే కొత్త కొత్త వ్యవహారాలు మీవద్దకే వస్తాయి. కొన్నింటిలో మీ సలహాలు ఇతరులకు ప్రయోజనకరం కావడం. కొన్ని మీకే ప్రయోజకరమైనవిగా మారడం జరుగుతాయి అన్నిటా నిగ్రహం చక్కదే విజయ సాధనకు అయుధమనే సత్యాన్ని మీరు గ్రహించాలి. మాటలలో ఏ మాత్రమూ తొందరపాటు పనికిరాదు.

కన్య

(ఉత్తర 2,3,4. హస్త చిత్త 1,2. సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్య పుట్టినవారికి)

ఈ వారంలో మీరు ఏమధ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని శుక్ర శని వారాలలో నిర్వహించ ప్రయత్నించడం మంచిది. మిగతా దినాలు మీ కంతగా అనుకూలించకపోవచ్చు. రాజకీయ వ్యవహారాలలో తొందరపడి వ్యవహరించడం వల్ల తాత్కాలికంగా మచ్చనుకొని తెచ్చుకున్నట్టు అవుతుంది. ఈ వారంలో మీ మనస్సు వాస్తవ విషయాలకు దూరంగా పరిగెత్తుతూ ఊహాగానాలు చేస్తుంటుంది. మీ అభిప్రాయాలు అపూర్వమైనవని మీరు భావిస్తుంటారు. కాని వాటిలో ప్రాపంచిక పోకడ లోపించడంవల్ల మీ మాటలకు ఇతరులు విస్మయపోయి మీ పట్లతేలిక భావం ఏర్పరచుకొనే అవకాశం ఏర్పడుతుంది. మీ ఆర్థికపరిస్థితి కూడా ఈ వారంలో మీకు అంతగా సంతృప్తికరీయంగాలదు. డబ్బుచేతిలో లేకున్న ఎస్తారిని అర్థించకుండాఉండే నిగ్రహాన్ని అలవరచుకొనడం అవసరం.

తుల

(చిత్త 3,4. స్వాతి. విశాఖ 1,2,3 అక్టోబర్ 15-నవంబర్ 14 మధ్యపుట్టిన వారికి)

అది సోమవారాలు మీకు అనేక విధాలుగా అభివృద్ధిని, ఆనందోత్సాహాలనూ అందజేయగల సూచనలున్నాయి. సాహిత్య కళారంగాలలో మీ ప్రతిభకు రాణింపు లభిస్తుంది. విందులలో వినోదాలలో పాల్గొంటారు. సభ గౌరవంగానీ, సన్మానంగాని జరిగే అవకాశంకూడా లేక పోలేదు. రాజకీయ నాయకులు అధికారయుతమైన పదవులలో నియోగింపబడేవీలున్నది. ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీ

(మిగతా రేపటి పేజీలో)

వ్యవసాయకూలీలసంక్షేమం

(3వ పేజీ తరువాయి)

ప్రాంతాలలో ఇందుకు అనుగుణంగా కాసినాలు చెయ్య వలసిందిగా రాష్ట్రాలనూ, కేంద్ర పాలిత ప్రాంతాలనూ కోరడం జరిగింది.

వ్యవసాయ కార్మికులను లేక కేంద్ర రంగంలో అమలు పరచే రెండు చిన్న తరహా వ్యవసాయ దారుల సాంకేమాభివృద్ధి పథకం పేర రైతులు, వ్యవసాయ దారుల సంక్షేమాభివృద్ధి పథకాల క్రింద కూడా ప్రయోజనం కలిగేలా చేస్తారు. చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ పథకాలు ప్రారంభించి మీడియంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు అమలు పరచారు. చతుర్థ పంచవర్ష ప్రణాళిక క్రింద 46 చిన్న తరహా వ్యవసాయదారుల సంక్షేమ పథకాలు 41 పేర రైతులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమ పథకాలు మొత్తం 87 ప్రాజెక్టులు ప్రారంభించారు. ఈ పథకాలు శీఘ్రంగా అమలు జరుగుతున్నాయి అంటే కాదు. ఇటువంటి పథకాల సంఖ్య ఇప్పుడు 160కి పెరిగింది. నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రతి జిల్లాలోనూ ఇటువంటి ప్రాజెక్టు ఒకటి అమలు పరుస్తారు. ఈ ప్రాజెక్టులు అమలు పరచడంవల్ల వ్యవసాయ కార్మికులకు మాత్రమే కాక చిన్న తరహా వ్యవసాయ దారులకూ పేద రైతులకూ కూడా ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది.

వ్యవసాయ కార్మికులు తమ పిడుగు హక్కులు సమంగా గుర్తించేలా చెయ్యాలనీ, పునర్నిర్మాణ కార్యక్రమంలో వారు నిర్వహించవలసి ఉన్న పాత్రను గుర్తించ చెయ్యాలనీ, భారత ప్రభుత్వం అభిలషిస్తున్నది. ఈ లక్ష్యం సాధించే దృష్ట్యా కార్మిక విద్యా కార్యక్రమం క్రింద వ్యవసాయ కార్మికుల కోసం కొన్ని ప్రత్యేక పథకాలు అమలు పరుస్తున్నారు. కార్మిక విద్యా వ్యవహారాల కేంద్ర మండలి ఇప్పటివరకు 3760 మంది వ్యవసాయ కార్మికులకు శిక్షణ ఇచ్చింది. కార్మిక సంఘాల ఏర్పాటు కుటుంబ నియంత్రణ వంటి వివిధ విషయాలలో వారికి ఇలా శిక్షణ ఇవ్వడం జరిగింది.

వ్యవసాయ కార్మికులకు చిరకాలంగా ఋణభారం ఎక్కువ ఉంటున్నది. వీరిని ఋణ విముక్తులను చెయ్యడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. వీరు పట్టి వ్యాపారస్తులు పెట్టే బాధల నుంచి తప్పించుకొనేందుకు వీలు కల్పించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకొంటున్నది. తాగుడు, జూదం వంటి దుర్వ్యసనాలు మానుకోవాలనీ, అవి మానేసే కొంత డబ్బు అదా చెయ్యవచ్చుననీ వ్యవసాయ కార్మికులకు నచ్చచెప్పడం జరుగుతున్నది. వీరికి అత్యవసర సరుకులన్నీ సరసమైన ధరలకు లభించేలా చెయ్యడానికి గాను గ్రామాలలో సహకార సంఘాలు నెలకొల్పడం జరుగుతున్నదిలా ఈ కార్మికులు ఈ సంఘాల నుంచి సుఖంగా ఋణాలు సంపాదించవచ్చును. ఇప్పటికే అనేక మంది వ్యవసాయ కార్మికులకు ఈ కార్యక్రమాల మూలంగా ఎన్నో ప్రయోజనాలు కలిగాయి.

వ్యవసాయ కార్మికులకు న్యాయం చెయ్యడానికి అనేకచర్యలు తీసుకొన్నారు వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టాలు రేట్లను దాదాపు అన్ని రాష్ట్రాలు ప్రచురించాయి. ఇప్పుడు చేరిగిన చట్టాలకు అనుగుణంగా వీటిని అమలు పైన సమయంలో జరోసారి సవరించడం జరుగుతుంది. ఇందుకు సంబంధించిన కాసినాలు మరింత కట్టుదిట్టంగా అమలు పరచడానికి భవిష్యత్తులో వ్యవసాయ కార్మికులు అందరికీ ఎప్పుడు ప్రతిపత్రం యిచ్చు చెయ్యడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పద్ధతి పనిచేయక లేకుండా వ్యవసాయ కార్మికులకు అందరికీ సమాన వేతనాలు చెల్లించేందుకు కూడా ఏర్పాట్లు చేశారు.

దేశం ప్రస్తుతం ఆర్థిక రంగంలో అనేక ఇబ్బందులకు గురి అయిన మాట వాస్తవమే అయితే ఇవి అతిగమించరాని అడంకాలు కావు. ప్రస్తుత తరుణంలో ప్రధాని పిలుపిని పురస్కరించుకొని ఆర్థిక కార్యక్రమం అమలు పరచడం మన కర్తవ్యం ప్రధాని ఉత్తమ నాయకత్వాన మన మంతా హృదయ పూర్వకంగా, మరింత శ్రద్ధ శిక్షణతో, దీక్ష భావంతో దీక్షాభావంతో గట్టిగా కృషి చెయ్యవలసి ఉన్నది. ఇందు మూలంగా మన ప్రజా స్వామ్య వ్యవస్థకు మరింత బలం చేకూరుతుంది.

ఆకర్షణీయ రంగుల్లో బిస్కెట్లు

PRAVIN

(PRAVIN INDIA)

రక్షణ దళాలలో ఉద్యోగావకాశాలు

(3 వ పేజీతరువాయి)

స్కూల్ విద్య గరుపుతారు. వివిధ రాష్ట్రాలలో అఖిలభారత స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షలోనూ, ఆ తరువాత జరిగే మౌఖిక పరీక్షలోనూ ఉత్తీర్ణులైన బాలురను ఈ కళాశాలలో చేర్చుకొంటారు. సంవత్సరానికి రెండుసార్లు జరిగే ఈ పరీక్షకు 11-12 సంవత్సరాల మధ్య వయసు ఉన్న బాలుర హాజరు కావచ్చు.

సైన్యానికి చెందిన వైద్య, దంతవైద్య, ఇంతువైద్య దళాలలో ఆయా దళాలలో పనిచెయ్యడానికి అవసరమైన విద్యార్హతలు, ఇతర అర్హతలు ఉన్న పౌరసిబ్బంది నేరుగా అంటే జాతీయ రక్షణ పరిషత్తులో గానీ, కమీషన్ హోదా అధికారులుగా చేరవచ్చు. ఇలా చేరేవారికి ఆయా దళాల కేంద్రాలలో సైనిక శిక్షణ ఇస్తారు.

ఇతర హోదాలు

సైనిక, నౌకాదళాలలోని ఇంఠర హోదాలకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో బ్రాంచి రిక్రూటింగ్ కార్యాలయాలున్నాయి. ఈ కార్యాలయాలకు చెందిన రిక్రూటింగ్ అధికారులు తమ తమ ప్రాంతాలలోని ముఖ్యమైన పట్టణాలకు వెళ్లి అక్కడ అభ్యర్థులను ఎంపిక చేస్తారు. 17-21 సంవత్సరాల మధ్య వయసు ఉండి, కనీసం అయిదవ తరగతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సైన్యంలో చేరవచ్చు. శారీరక ప్రమాణాలు: ఎత్తు-152 సెం.మీ. బరువు: 52 కిలోగ్రాములు, ఛాతీ కొలతలు: 79/84 సెం. మీ.

నౌకాదళంలో నావికుల హోదాకు అభ్యర్థులను మూడు విధాలుగా చేర్చుకొంటారు. ఇవి: బాయ్ ఎంట్రీ డెరెక్ ఎంట్రీ, ఆర్టిఫిసర్ అప్రెంటీస్ ఎంట్రీ బాయ్ ఎంట్రీ వయోపరిమితులు-15 1/2 16 1/2 సంవత్సరాలు. కనీస విద్యార్హత 9వ తరగతిలో ఉత్తీర్ణత. అభ్యర్థుల ఎత్తు 152 సెం.మీ. బరువు 42 కి.గ్రా. లు ఛాతీ కొలతలు 71/76 సెం.మీ.ఉండాలి. ఆర్టిఫిసర్ అప్రెంటిసులుగా చేరగోరే అభ్యర్థులకు కనీస విద్యార్హత సైన్సారిక శాస్త్రంలో ఒక పోర్షాంశంగా పెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణత. వయోపరిమితులు- 15-17 1/2 సంవత్సరాలు. ఎత్తు 152 సెం.మీ. బరువు 48 కిలోగ్రాములు. ఛాతీ కొలతలు 71/76 సెం. మీ. ఉండాలి. కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ విభాగాలలో నేరుగా నావికులుగా చేరేఅభ్యర్థులకు కనీసవిద్యార్హత మెట్రిక్యులేషన్ పరీక్ష (వైజ్ఞానిక శాస్త్రంలో) లో ఉత్తీర్ణత. వయోపరిమితులు-17-20 సంవత్సరాలు.

1974 నుంచి అమలులోకి వచ్చిన ఎన్నిక విధానం ప్రకారం నాన్-మెట్రిక్ ఎంట్రీలేట్స్‌కు (ఎన్. ఇ. ఆర్.) మానసిక, అభిరుచి పరీక్షలను మాత్రమే బ్రాంచి రిక్రూటింగ్ అధికారులు నిర్వహిస్తున్నారు. మెట్రిక్ ఎంట్రీలేట్స్ (ఎం. ఇ. ఆర్.)కు వారివారి వృత్తులలో ఒక వ్రాత పరీక్ష పెడతారు. ఇంగ్లీషులో పెట్టే పరీక్షతప్ప, ఇతర అంశాలలోపెట్టే పరీక్షలన్నింటినీ అభ్యర్థులు తమ ప్రాంతీయ భాషలలో వ్రాయవచ్చు. బ్రాంచి రిక్రూటింగ్ కార్యాలయాలలో గుమాస్తాలకు, స్టోర్‌కీపర్లకు ప్రతినెలా మొదటి బుధవారంనాడు, సాంకేతిక ఉద్యోగాలకు ప్రతి నెలా పదవతేదీన ఈ పరీక్షలు జరుగుతాయి.

నౌకా, వైమానిక దళాలు

నౌకాదళంలో విద్య, వైద్య విభాగాలు మినహా మిగిలిన విభాగాలలో అధికారుల హోదా అభ్యర్థులను మామూలుగా జాతీయ రక్షణ పరిషత్తుద్వారానూ, కొచ్చిన్‌లోని నౌకాదళ పరిషత్తు ద్వారానూ, చేర్చుకొంటారు. ఈ అభ్యర్థులను జాతీయ రక్షణ పరిషత్తులో రెగ్యులర్ కాడెట్లనూ నౌకాదళ పరిషత్తులో గ్రాడుయేట్ స్పెషల్ ఎంట్రీ కాడెట్లు, ఎన్. సి. సి. స్పెషల్ ఎంట్రీ కాడెట్లుగానూ చేర్చుకొంటారు. విద్యావిభాగంలో నేరుగా కమీషన్ హోదాలు పొందగోరే అభ్యర్థులకు కనీసం ఎం. ఎ. రెండవ తరగతి డిగ్రీగాని మెకానికల్ లేక ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో గుర్తింపు పొందిన డిగ్రీగానీ ఉండాలి. వయోపరిమితులు 21-25 సంవత్సరాలు సాంకేతిక విభాగాలు నరవాలు సివిలయిన విభాగాలలో కూడా నేరుగా ప్రవేశం పొందవచ్చు. ఇందుకు అభ్యర్థులు కనీసం 19½-25 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలి. వైద్య విభాగం విషయంలో అభ్యర్థులకు మొదట సైనిక వైద్య దళంలో కమిషన్ హోదాలు ఇచ్చి ఆ తరువాత వారిని నౌకా దళానికి పంపిస్తారు.

వైమానికదళ అధికారులను స్థూలంగా రెండు విధాలుగా వర్గీకరించవచ్చు. ఒక వర్గం అధికారులు స్లయింగ్ విభాగానికి చెందుతారు. పైలట్లు నావిగేటర్లు ఈ కోవకు వస్తారు. మరో వర్గం అధికారులు గ్రౌండ్ డ్యూటీల విభాగాలకు చెందుతారు వీటిలో సాంకేతిక సాంకేతికేతర విభాగాలు ఉన్నాయి.

స్లయింగ్ విభాగం అధికారులుగా చాలా వరకు జాతీయ రక్షణ పరిషత్తు క్యాడెట్లనే తీసుకొనడం జరుగుతున్నది. వైమానిక దళంలో పని చెయ్యదలచే జాతీయ రక్షణ పరిషత్తు క్యాడెట్లు సైన్యానికి కిక్కిష్టించిన అభ్యర్థులకు పెట్టే పరీక్షలనే కాక, విమానాలు నడపడంలో అభిరుచిని మదింపు చేసేందుకు పెట్టే మరో పరీక్షలో కూడా ఉత్తీర్ణులు కావలసి ఉంటుంది. స్లయింగ్ విభాగంలో కొంత శాతం ఖాళీలకు తగిన సామర్థ్యం ఉన్న వైమానికులను, ఎన్. సి. సి. క్యాడెట్లను తీసుకొంటారు. వైమానికదళ ఎన్నిక బోర్డుపెట్టే పరీక్షలో ఉత్తీర్ణులై, వైద్య పరీక్షా అర్హులైన అభ్యర్థులను స్లయింగ్ క్యాడెట్ హోదాలో విమానాలు నడపడంలో శిక్షణ పొందేందుకు పంపిస్తారు.

సాంకేతిక విభాగాలు

ఇంజనీరింగులో డిగ్రీగానీ అందుకు సమానమైన విద్యార్హతగానీ ఉన్న అభ్యర్థుల సాంకేతిక విభాగంలో నేరుగా చేర్చవచ్చు. వయోపరిమితులు: 18-28 సంవత్సరాలు. వైమానికదళ ఎన్నిక బోర్డు వారు అభ్యర్థులకు మౌఖిక పరీక్షపెట్టి ఎన్నుకొంటారు.

